ఏఐజీ ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న బిహార్‌కు చెందిన తానిష్‌కుమార్ సింగ్ (22) అదృశ్యమయ్యాడు. ఈ నెల 8న ఉదయం 8 గంటల సమయంలో హాస్టల్ నుంచి స్వస్థలమైన పాట్నాకు బయలుదేరాడు. ఇంటికి వెళ్తున్నట్లు తండ్రి కమలేష్‌కుమార్ సింగ్‌కు ఫోన్‌లో సమాచారం ఇచ్చాడు. రెండు సెల్‌ఫోన్లు, తన సామగ్రితో బయలుదేరిన తానిష్.. ఆ తర్వాత ఇంటికి చేరలేదు. తానిష్ కోసం కుటుంబసభ్యులు బిహార్‌తో పాటు హైదరాబాద్‌లోనూ గాలించారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి ఈ నెల 13న రైదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తానిష్ ఏజైల్ సెక్యూరిటీ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏఐజీ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తూ అక్కడి హాస్టల్‌లో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. యువకుడి ఆచూకీ కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తానిష్ గురించి సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్‌స్టేషన్ లేదా రైదుర్గం పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# సర్వీస్ అపార్ట్‌మెంట్.. సీక్రెట్ దందా!

- ముగ్గురు ఉజ్బెక్ మహిళల పట్టివేత
- ఢిల్లీ నుంచి తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడి
- నాయక్ కోసం పోలీసుల వేట

**సైబరాబాద్ - విశాల భారతి**

సర్వీస్ అపార్ట్‌మెంట్‌ను అడ్డాగా చేసుకుని వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న అనుమానంతో కూకట్‌పల్లి ఎస్ఓటీ, మాదాపూర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. చందానాయక్ తండాలోని ఓరియంట్ ఎలిగెంట్స్ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నంబర్ 201లో సోమవారం రాత్రి చేపట్టిన తనిఖీల్లో ముగ్గురు విదేశీ మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు ఉజ్బెకిస్థాన్‌కు చెందినవారిగా గుర్తించినట్లు మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సుబ్బారావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో సరైన గుర్తింపు, ప్రయాణ పత్రాలు లేకుండా ఎవరైనా ఉంటున్నారా? అనుమానాస్పద కార్యకలాపాలు కొనసాగుతున్నాయా? అనే కోణంలో ఎస్ఓటీ, మాదాపూర్ పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో చందానాయక్ తండాలోని ఓరియంట్ ఎలిగెంట్స్‌లోని ఫ్లాట్ నంబర్ 201పై అనుమానంతో సోమవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. అక్కడ ఉన్న ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకుని విచారించారు.

**ఉజ్బెకిస్థాన్‌కు చెందినవారిగా గుర్తింపు..**

విచారణలో ముగ్గురు మహిళలు ఉజ్బెకిస్థాన్‌కు చెందినవారిగా గుర్తించినట్లు ఇన్‌స్పెక్టర్ కె.వి. సుబ్బారావు తెలిపారు. వారు నేపాల్ మీదుగా భారత్‌లోకి ప్రవేశించినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు. వారి వద్ద ఉన్న పాస్‌పోర్టులు, వీసాలు, ఇతర ప్రయాణ పత్రాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.



**ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు..**

పోలీసుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు ఇన్‌స్పెక్టర్ కె.వి. సుబ్బారావు తెలిపారు. గత నెలలో ముగ్గురు మహిళలను ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తీసుకువచ్చి, 'నాయక్' అనే వ్యక్తి వారి ద్వారా వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు మహిళలు విచారణలో వెల్లడించినట్లు ఆయన తెలిపారు. నెల రోజులుగా నగరంలోనే ఉండి సర్వీస్ అపార్ట్‌మెంట్‌ను కేంద్రంగా చేసుకుని ఈ వ్యవహారం కొనసాగించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళలను ఎవరు ఢిల్లీ నుంచి తీసుకొచ్చారు? వారికి వసతి ఎవరు కల్పించారు? వ్యభిచార కార్యకలాపాలకు సంబంధించి మరెవరైనా మధ్యవర్తులు ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**నాయక్ కోసం గాలింపు..**

ఈ వ్యవహారానికి సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న నాయక్ అనే వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతని ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని ఇన్‌స్పెక్టర్ కె.వి. సుబ్బారావు తెలిపారు. అతడిని అదుపులోకి తీసుకున్న తర్వాత ఈ వ్యవహారానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురు మహిళలను పోలీసులు మరింతగా విచారిస్తున్నారు. వారి భారత్ ప్రవేశం, ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన విధానం, అపార్ట్‌మెంట్ బుకింగ్, నిర్వాహకులతో సంబంధాలు తదితర అంశాలపై వివరాలు సేకరిస్తున్నారు.

**నిర్వాహకులకు పోలీసుల హెచ్చరిక..**

సర్వీస్ అపార్ట్‌మెంట్లు, గెస్ట్‌హౌస్‌లు, అద్దె గదులను నిర్వహించే వారు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఎవరికి పడితే వారికి గదులు అద్దెకు ఇవ్వకుండా వారి గుర్తింపు, చిరునామా, పాస్‌పోర్టు, వీసా తదితర ధ్రువపత్రాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే వసతి కల్పించాలని ఇన్‌స్పెక్టర్ కె.వి. సుబ్బారావు సూచించారు.

# పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన పాషా నరహరి

- ఇబ్రహీంపట్నం తాలూకాలో అసైన్మెంట్ సీలింగ్ పోరంబోగు
- ఈనామ్ ఖరీజ్ వంటి భూములు పంచిన ఘనత పాషా నరహరి లేదే



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** మహబూబ్ పాషా, నరహరిల ఆశయాలను సాధించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సామేల్ అన్నారు. పాషా, నరహరి 37వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సామేల్ మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప పోరాట యోధులు పాషా, నరహరి అన్నారు. దున్నేవానికి భూమి కావాలని, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లాలో ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం తాలూకాలో అనేక గ్రామాల్లో భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచారు. అసైన్మెంట్, సీలింగ్, పోరంబోకు, ఈనం, ఖరీజ్ ఖాతా వంటి భూములను వెలికి తీసి పేద ప్రజలకు ఇవ్వాలని అనేక పోరాటాలు చేశారు. ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న కామ్రేడ్ పాషా, నరహరి లకు ప్రజల్లో అభిమానం పెరగడంతో ఓర్వలేని కాంగ్రెస్, బిజెపి, ఆర్ఎస్ఎస్ గుండాలు పాషా, నరహరి లను అతికిరాతంగా కత్తులు, గొడండ్లతో నరికి పెట్రోల్ పోసి చంపారని గుర్తు చేశారు. వారు చనిపోయి 37 సంవత్సరాలు అవుతున్న ప్రజల్లో ఇప్పటికే ఆదరణ తగ్గలేదని తెలిపారు. పాషా, నరహరి లను చంపినంత మాత్రాన వారి ఆశయాలను చంపలేరని వారి ఆశయాలను సాధించాలన్నారు. ఎర్రజెండా నాయకత్వనా భూములు పంపిణీ చేస్తే నేడు ప్రభుత్వాలు పరిశ్రమల పేరుతో కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించాలి. ఎలినో ప్రభావంతో వర్షాలు కురువక పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. రంగారెడ్డి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్ మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, నాయకులు ప్రకాష్ కారత్, ముసిలయ్య, స్వప్న, పురుషోత్తం, శంకర్, వెంకటేష్, ప్రభుదాస్, ధనేశ్వర్, చరణ్, శ్రీకాంత్, వీరేష్, నరసింహ, విజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ట్రంక్ లైన్ డ్రైనేజీ పనులు ప్రారంభం

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవతో రూ.10 కోట్ల నిధులు మంజూరు



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** కుంట్లూరు డివిజన్ పరిధిలో ని తట్టిఅన్నారం నుంచి ఆర్.కె. నగర్ మీదుగా మారిపల్లి వరకు చేపట్టనున్న ట్రంక్ లైన్ డ్రైనేజీ ప్రాజెక్టు పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా తొలి దశ పనులను ఆర్.కె. నగర్‌లో ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తికి అవసరమైన అదనపు నిధులను కూడా సమకూర్చేందుకు హామీ ఇచ్చారు. ఈ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు డ్రైనేజీ సమస్యల నుంచి ఉపశమనం లభించనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు డిల్లి మాధవరెడ్డి, గొవర్ధన్ చంద్రగోని, మల్లేష్ కటేపాక, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాష నరహరిల 37వ వర్ధంతి. ఎర్ర మందారాలకు జోహార్లు

- పాష నరహరి ఎర్రజెండా రూపంలో బ్రతికే ఉంటారు

**విశాల భారతి ఇబ్రహీంపట్నం:**




సూర్య చంద్రులు పేదరికం దరిద్ర్యం వున్నన్ని రోజులు పాషా నరహరి ఎర్రజండా రూపం లో బ్రతికే ఉంటారని సిపిఎం నాయకులు అన్నారు. ఎర్రజండా ముద్దు బిడ్డలు సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా రతసారాదులు విప్లవ యోదులు అమరులు కామ్రేడ్ పాషా నరహరి ల 37 వర్ధంతి యాచారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ర్యాలీగా అంబెడ్కర్ చౌరస్తా వరకు వెళ్లి వారి చిత్ర పటాలకు జిల్లా కార్యదర్శి బి సామెల్ సీనియర్ నాయకులు మాంచాల మాజీ జడ్పీటీసీ పి యాదయ్య, సిపిఎం పార్టీ మండల కార్యక్రమం దర్శి ఏ నర్సింహా, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య కార్యదర్శి వర్గ సభ్యులు చందు జంగయ్య మండల నాయకులు కార్యదర్శులు తదితర నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పి అంజయ్య సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి సామెల్ హాజరై మాట్లాడుతూ పాషా నరహరి జాపాలా గ్రామంలో నిరుపేద కుటుంబం లో పుట్టి నీరు పేదల కష్టాలు చూశారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భూస్వాముల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఈ ఆగడాలను గమనించిన పాషా నరహరి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పేదా ప్రజలను చైతన్యం చేస్తూ కూలీ భూమి పోరాటాలు పెద్ద ఎత్తున చేశారు. ఈ ప్రాంతం లో 18వేల ఎకరాల భూములలో భూపోరాటం చేసి పేదలకు భూములు పంచడం, పేద ప్రజలు సిపిఎం పార్టీ వైపు వస్తున్నారని, సిపిఎం పార్టీ పెరిగితే మా ఆటలు సాగవని గమనించిన బీజేపీ, ఆర్ఎస్ఎస్ కాంగ్రెస్ కసాయి గుండాలు 1997 లో రాత్రి 9 గంటల సమయం లో నోముల మూలమలుపు వద్ద రోడ్డుకు అడ్డంగా కంప వేసి కళ్ళల్లో కారం చల్లి కత్తులు గొడ్డళ్ళతో నరికి పెట్రోల్ పోసి అతి దారుణంగ చంపేశారు. వారు మన మద్యన భౌతికంగా లేకపోయినా వారు మిగిల్చిన ఆశయాలు ముందుకు తీసుక పోవడం కోసం 37 సంవత్సరాల నుండి ఘనంగా వర్ధంతి సభలు జరిపి వారు చేసిన త్యాగాలు నేటి తరానికి అందించే ప్రయత్నం చేస్తూన్నామని తెలిపారు. ఎర్ర జండా పోరాటం వలన పెద ప్రజలకు భూములు వస్తే పాలకులు ప్రజల దగ్గర వున్నా కొద్ది పాటి భూమి గుంజుకుని నీరు పేదలుగా చేస్తున్నారు. ఇది దుర్మార్గం సహించారానిది ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను మరింత చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్దాం కావాలనీ పిలుపు ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఫార్మా సిటీ లో భూములు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం మోసం చేస్తున్నవి తరతారాలుగా సాగు చేస్తున్న రక్షిత కౌలు దారుల భూములు కూడా కోళ్ల గొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఖబర్దార్ ఆ భూముల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ పి యాదయ్య మాట్లాడుతూ పాషా నరహి చేసిన త్యాగాలు మరువలేనివి వారు చూపిన బాటలో నడుస్తూ వారు అందించిన ఎర్ర జండా పట్టుకొని వారి ఆశయా సాధసిన కోసం నిరంతరం పని చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అందించిన వాళ్ల మౌతామని అన్నారు. పాషా నరహరి అతిపెద్ద స్తూపం జాపాలా గ్రామంలో నిర్మాణం జరుగుతుందని నవంబర్ మోదటి వారంలో సిపిఎం పార్టీ అలిండియా కార్యదర్శి ఎం ఏ బేబీ చేతుల చేతులమీదుగా ఆవిష్కరణ ఉంటుందని, పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా, కార్యదర్శి వర్గ సభ్యులు జంగయ్య, చందు, సీనియర్ నాయకులు కె తావు నాయక్, మండల నాయకులు పెద్దయ్య, జంగయ్య, బాల్ రాజ్, విప్లవ్ కుమార్, ఎంజే వినోద్, లాజర్, ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యులు మస్కు అరుణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సిహెచ్ పుష్ప శాఖ కార్యదర్శులు ఎం ఐలయ్య ఏ మల్లేష్, సిహెచ్ సత్యం, ఎం జంగయ్య, బి మల్లేష్,కుమార్, గిరి, సురేష్,భగత్, సత్తనారి, యాదగిరి, బి కుమార్ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేరాల రారాజు గజకు పీడీ యాక్ట్ ప్రయోగం!

**సైబరాబాద్ - విశాల భారతి**

వరుస దొంగతనాలు, దోపిడీలు, బెదిరింపులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న గజదొంగ దేరంగుల రవి అలియాస్ గజ (24) పై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ పీడీ యాక్ట్ ప్రయోగించారు. సూరారం కాలనీకి చెందిన రవి 2008 నుంచి 2026 వరకు మొత్తం 64 నేరాలకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. కత్తులతో బెదిరించి దోపిడీలు చేయడం, తాళం వేసిన ఇళ్లలో చోరీలు, ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతూ నేర సామ్రాజ్యాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అతడి నేర కార్యకలాపాలతో ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడటంతో మరిన్ని నేరాలకు పాల్పడకుండా ముందస్తు చర్యగా పీడీ చట్టం కింద నిర్బంధించి చర్లపల్లి జైలుకు తరలించినట్లు సైబరాబాద్ పోలీసులు పేర్కొన్నారు.

# గ్రామకంఠం భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టరేట్ ఎదుట గ్రామస్థుల అఖిలపక్ష ధర్నా
- ఆందోళనకు మద్దతు తెలిపిన డాక్టర్ విశారదన్ మహారాజ్

**విశాలభారతి ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం గ్రామకంఠం భూముల సమస్యను తక్షణమే పరిష్కరించి గ్రామస్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట అఖిలపక్ష ధర్నా నిర్వహించారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రామకంఠం భూములకు సంబంధించిన సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్థులు తమకు న్యాయం చేయాలని కోరుతూ ఈ ఆందోళన చేపట్టారు. గ్రామకంఠం భూముల హద్దులను స్పష్టంగా గుర్తించి, రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో తరతరాలుగా నివసిస్తున్న ప్రజల నివాసాలు, భూములు, ఆస్తులకు సంబంధించిన సమస్యలను అధికారులు జాప్యం చేయకుండా పరిష్కరించాలని కోరారు. గ్రామకంఠం భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, భూముల హద్దులు, రెవెన్యూ రికార్డులు, గ్రామస్థుల హక్కులను పరిగణనలోకి తీసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాకు ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ హాజరై గ్రామస్థులకు మద్దతు తెలిపారు. గ్రామస్థులు తమ హక్కుల కోసం చేపట్టిన ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సంబంధిత రెవెన్యూ అధికారులతో విచారణ జరిపించి, గ్రామకంఠం భూముల సమస్యను పరిష్కరించి బాధిత గ్రామస్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# రెవెన్యూ మంత్రి, రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాలున్నా.. 17 ఎకరాలపై తేలని లెక్క

- రాజకీయ ఒత్తిళ్లకు భూదాన్ భూముల విచారణ సద్దుమణిగినట్లేనా?
- విచారణ ఒక్కరోజు హడావుడికే పరిమితమా?
- అక్రమ మట్టి తవ్వకాలపై విచారణ మరుగున పడినట్లేనా?
- ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఎక్కడ?
- అధికారుల మౌనంపై ప్రజల ఆగ్రహం!




**మహబూబాబాద్ జిల్లా, కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ;** భూదాన్ ట్రస్ట్‌కు దానం చేసినట్లు పేర్కొంటున్న 17 ఎకరాల భూముల వ్యవహారం అధికార యంత్రాంగానికి సవాల్‌గా మారుతోంది. రెవెన్యూ మంత్రి, రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ ఈ భూముల వ్యవహారంలో స్పష్టత ఎందుకు రావడం లేదు? విచారణ చేపట్టిన అధికారులు ఇప్పటివరకు ఏం తేల్చారు? భూముల హద్దులు గుర్తించారా? మట్టి తవ్వకాల ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి సమస్య వెళ్లినట్లు సమాచారం ఉన్నా, భూదాన్ ట్రస్ట్ కార్యదర్శి వివరాలు సమర్పించినట్లు చెబుతున్నా.. నల్లెల్ల భూముల ప్రస్తుత స్థితిగతులపై స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉంది. ఆదేశాలు జారీ చేయడం ఒక ఎత్తయితే, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రజా ఆస్తులను పరిరక్షించడం మరో ఎత్తు. విచారణకు ఆదేశాలిచ్చిన తర్వాత కూడా పురోగతి వెల్లడికాకపోతే అధికార యంత్రాంగం బాధ్యతపై ప్రశ్నలు తలెత్తడం సహజం. భూముల హద్దులేవి? ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి? రెవెన్యూ రికార్డుల్లో ఏమైనా మార్పులు జరిగాయా? మట్టి తవ్వకాలు జరిగితే అనుమతులు ఉన్నాయా? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాలి. ప్రజా ప్రయోజనాలతో ముడిపడిన భూముల విషయంలో జాప్యానికి తావివ్వకుండా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

**17 ఎకరాలు.. రెండు సర్వే నంబర్లు.. అసలు లెక్క ఎక్కడ?**

కురవి మండలం నల్లెల్ల రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 350లో 16 ఎకరాలు, సర్వే నంబర్ 363లో ఒక ఎకరం కలిపి మొత్తం 17 ఎకరాల భూమిని శ్రీ వెరమా జగన్నాథ్ రెడ్డి, శ్రీ వెరమా రాఘవరెడ్డి భూదాన్ ట్రస్ట్‌కు దానం చేసినట్లు రాష్ట్ర భూదాన్ ట్రస్ట్ కార్యదర్శి వెంకటేష్ వివరాలు అందించినట్లు సమాచారం. అయితే ఈ భూములకు సంబంధించిన అసలు రికార్డులు, చట్టబద్ధ హక్కులు, హద్దులు, ప్రస్తుత స్వాధీన స్థితిపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. దానం చేసిన భూములు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయి? వాటిని ఎవరు వినియోగిస్తున్నారు? భూముల స్వాధీనంలో ఏమైనా మార్పులు చోటుచేసుకున్నాయా? రెవెన్యూ రికార్డుల్లో మార్పులు జరిగాయా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. 17 ఎకరాల భూముల వివరాలు అధికారుల దృష్టికి వెళ్లిన తర్వాత కూడా వాటి ప్రస్తుత స్థితిపై స్పష్టత లేకపోవడం అనేక సందేహాలకు తావిస్తోంది.

**కమిషనర్, కలెక్టర్‌కు మెమో.. విచారణ పురోగతి ఏది?**

ఈ వ్యవహారంపై రాష్ట్ర భూదాన్ ట్రస్ట్ కార్యదర్శి 2026 అక్టోబర్ 9న భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ), మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు మెమో సమర్పించినట్లు సమాచారం. రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి వెళ్లిన ఈ అంశంపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? క్షేత్రస్థాయి విచారణ పూర్తయిందా? సంబంధిత రికార్డులను పరిశీలించారా? భూముల హద్దులను నిర్ధారించారా? విచారణలో ఏమైనా అక్రమాలు గుర్తించారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. ఆదేశాలు, మెమోలు కాగితాలకే పరిమితమైతే భూముల పరిరక్షణ ఎలా సాధ్యమవుతుంది? విచారణ ప్రారంభమై ఉంటే దాని పురోగతిని వెల్లడించాలి. జాప్యం జరిగితే కారణాలను స్పష్టం చేయాలి. విచారణ ఒక్కరోజు హడావుడికే పరిమితమైందా? లేక వాస్తవాలను వెలికితీసే దిశగా కొనసాగుతోందా? అన్నది అధికారులే తేల్చాలి. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యతను విస్మరించడానికి వీల్లేదు.

**అక్రమ మట్టి తవ్వకాల ఆరోపణలు.. విచారణ ఏమైంది?**

నల్లెల్ల భూదాన్ భూములకు సంబంధించి మట్టి తవ్వకాల ఆరోపణలు తీవ్ర ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అసలు తవ్వకాలు ఎక్కడ జరిగాయి? ఎంత మేరకు మట్టిని తొలగించారు? ఏ శాఖ అనుమతులు ఇచ్చింది? మట్టి తరలింపునకు అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిగితే ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లిందా? అన్న ప్రశ్నలకు సంబంధిత శాఖలు సమాధానాలు ఇవ్వాలి. మట్టి తవ్వకాల ఆరోపణలపై విచారణ చేపట్టినట్లయితే దాని ఫలితాలు ఏమిటి? అనుమతుల పత్రాలను పరిశీలించారా? తవ్వకాల స్థలాన్ని తనిఖీ చేశారా? అక్రమాలు జరిగినట్లు ఏమైనా ఆధారాలు లభించాయా? అనే అంశాలను వెల్లడించాలి. విచారణ మరుగున పడిందనే అనుమానాలకు తావులేకుండా సంబంధిత శాఖలు వాస్తవాలను ప్రజల ముందుంచాలి. తవ్వకాలు జరిగినట్లు నిర్ధారణ అయితే వాటి చట్టబద్ధతను పరిశీలించి, నిబంధనల ఉల్లంఘనలు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఆధారాలు లేకుండా ఎవరినీ దోషులుగా నిర్ధారించకూడదు. ఆరోపణలను నిర్లక్ష్యం చేయకుండా, ఆధారాలతో నిజానిజాలను తేల్చడమే అధికారుల బాధ్యత.

**రాజకీయ ఒత్తిళ్లకు విచారణ సద్దుమణిగిందా?**

స్థానిక రాజకీయ ఒత్తిళ్ల కారణంగా విచారణ ముందుకు సాగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ అంశంపైనా ఉన్నతస్థాయి విచారణ జరగాలి. విచారణలో జాప్యానికి కారణాలేమిటి? అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా? ఏవైనా బాహ్య ప్రభావాలు పనిచేశాయా? అన్న అంశాలను ఆధారాలతో పరిశీలించాలి. రాజకీయ ఒత్తిళ్ల ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఆధారాలు లేవని తేలితే ఆ విషయాన్ని అధికారికంగా వెల్లడించాలి. ప్రజా ఆస్తుల పరిరక్షణ విషయంలో రాజకీయ పలుకుబడికి, వ్యక్తిగత ప్రభావాలకు తావుండకూడదు. విచారణలో ఎవరి పాత్ర ఉన్నా, చట్టం ముందు వాస్తవాలే ప్రామాణికం కావాలి. అనుమానాలకు తెరదించాలంటే సమగ్ర విచారణతో పాటు పారదర్శకత కూడా అవసరం.

**ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఎక్కడ?**

భూదాన్ భూముల పరిరక్షణ విషయంలో అధికార యంత్రాంగం బాధ్యత ఏమిటన్న ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా మారింది. భూముల వివరాలు తెలిసి ఉండి, సంబంధిత అధికారులకు సమాచారం చేరి ఉండి కూడా ప్రస్తుత పరిస్థితిపై స్పష్టత రాకపోతే ప్రజల్లో అనుమానాలు పెరగడం సహజం. భూముల హద్దులు గుర్తించడం, రికార్డులను పరిశీలించడం, ఆక్రమణలు లేదా అనధికార తవ్వకాలు జరిగాయో లేదో నిర్ధారించడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలి. ప్రభుత్వ, ప్రజాప్రయోజనాలకు సంబంధించిన భూముల పరిరక్షణలో నిర్లక్ష్యానికి తావుండకూడదు. అధికారుల మౌనం సమస్యను మరింత జటిలం చేయకుండా, విచారణ పురోగతిపై స్పష్టమైన ప్రకటన రావాలి. తప్పు చేసినవారు ఎవరైనా సరే, ఆధారాలతో నిర్ధారణ అయిన తర్వాత చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలి!**

నల్లెల్లలోని 17 ఎకరాల భూదాన్ భూముల వ్యవహారంపై మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించాలి. అవసరమైతే స్వతంత్ర ఉన్నతస్థాయి అధికారులతో విచారణ జరిపించి, భూముల వాస్తవ పరిస్థితిని ప్రజల ముందుంచాలి.

**క్షేత్రస్థాయి సర్వే:**

సర్వే నంబర్లు 350, 363లోని మొత్తం 17 ఎకరాల విస్తీర్ణం, హద్దులు, ప్రస్తుత స్వాధీన స్థితిని నిర్ధారించాలి. రికార్డుల పరిశీలన: భూదాన్ ట్రస్ట్ పత్రాలు, పాత రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, భూముల బదిలీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. మట్టి తవ్వకాల విచారణ: తవ్వకాలు జరిగినట్లు తేలితే అనుమతులు, తవ్విన మట్టి పరిమాణం, రవాణా వివరాలు, నిబంధనల అమలును పరిశీలించాలి. రాజకీయ ఒత్తిళ్ల ఆరోపణలపై విచారణ: జాప్యానికి కారణాలను గుర్తించి, ఆరోపణల్లో వాస్తవాలను నిర్ధారించాలి. చట్టపరమైన చర్యలు: అక్రమ ఆక్రమణలు, రికార్డుల ఉల్లంఘనలు లేదా అనధికార తవ్వకాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. విచారణ నివేదిక: విచారణ పురోగతి, తేలిన అంశాలు, తీసుకున్న చర్యలకు సంబంధించిన వెల్లడించదగిన వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

**17 ఎకరాల భూములపై మౌనం వీడాలి.. నిజాలు నిగ్గు తేల్చాలి!**

భూదాన్ ట్రస్ట్‌కు దానం చేసినట్లు పేర్కొంటున్న 17 ఎకరాల భూముల వ్యవహారాన్ని సాధారణ అంశంగా తీసుకోవడానికి వీల్లేదు. రెవెన్యూ మంత్రి, రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాలపై తీసుకున్న చర్యలేమిటో స్పష్టం చేయాలి. భూముల అసలు స్థితి, హక్కులు, ప్రస్తుత స్వాధీనం, రికార్డుల్లో మార్పులు, మట్టి తవ్వకాల ఆరోపణలు.. అన్నింటినీ ఒకే సమగ్ర విచారణ పరిధిలోకి తీసుకురావాలి.

**విచారణ ఒక్కరోజు హడావుడికే పరిమితమైందా?**

రాజకీయ ఒత్తిళ్ల కారణంగా జాప్యం జరుగుతోందా? మట్టి తవ్వకాలపై విచారణ ఎందుకు స్పష్టతకు రావడం లేదు? ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు తమ బాధ్యతను ఎంతవరకు నిర్వర్తిస్తున్నారు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు రావాల్సిందే.

**17 ఎకరాల భూముల లెక్క తేల్చాలి.. రికార్డులు పరిశీలించాలి.**

మట్టి తవ్వకాల ఆరోపణలపై నిజాలు బయటపెట్టాలి.. అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. నల్లెల్ల భూదాన్ భూముల వ్యవహారంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పారదర్శక విచారణ జరిపించి ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.

# నీటి సంరక్షణ మనందరి బాధ్యత

- కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్



**చౌటుప్పల్,విశాలభారతి:** చౌటుప్పల్ పురపాలక సంఘం 14వ వార్డులో సోమవారం ఎల్ నినో ప్రభావంపై వార్డు సభ నిర్వహించారు. పి.బి. గార్డెన్ లో జరిగిన ఈ సభకు స్థానిక కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, ఎల్ నినో తీవ్ర ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో నీటి సంరక్షణ మనందరి బాధ్యత అని తెలిపారు. ప్రజలు ఎప్పటికప్పుడు తమ సమస్యలను మెరుగుపరుచుకునే విధంగా ఉండాలని, ముఖ్యంగా త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం మెరుగుపరచడం, ఇతర మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుతూ, నీటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. నీటి వృధాను అరికట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాల కోసం నీటిని కాపాడుకోవాలని సూచించారు. రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, ఆర్వో అంజయ్య, వార్డు అధికారి కిరణ్, బిల్లు కలెక్టర్ వెంకటేష్, దేవాలయ డైరెక్టర్ వర్కాల రవి గౌడ్, ఉడుగు నరసింహ, నాగిరెడ్డి, ఆర్పీలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి

- కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్




**చౌటుప్పల్,విశాల భారతి:** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం వార్డు సభలను నిర్వహించారు. చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన, కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ సారధ్యంలో ఈ వార్డు సభలు జరిగాయి. 1,2,3 వ వార్డులకు* సంబంధించి రైతు వేదికలో వార్డు సభ నిర్వహించారు. ఈ సభలో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, లక్ష్మీ ముత్తయ్య, లావణ్య సురేందర్ రెడ్డి, కమిషనర్ వెంకటేశ్వర నాయక్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు. 7వ వార్డు* సుందరయ్య కాలనీ వాటర్ ప్లాంట్ దగ్గర జరిగిన సభలో కౌన్సిలర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. 14,16 వార్డులకు* సంబంధించి పి.బి. గార్డెన్ లో వార్డు సభ నిర్వహించారు. ఈ సభలలో ప్రముఖులు, నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వలన ఏర్పడే నీటి ఎద్దడి, విపత్తును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ప్రజలను కోరారు. నీటి వృధాను అరికడతామని ప్రజల చేత ప్రతిజ్ఞ కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్వో అంజయ్య, శానిటరీ ఇన్ స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, వార్డుల వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి అండగా పల్లా సుందర్ రాంరెడ్డి

- రెండు కిడ్నీలు దెబ్బతిని చికిత్స పొందుతున్న పదవ తరగతి విద్యార్థిని
- రూ" 20,000 ల ఆర్థిక సహాయం



**దేవరుప్పుల విశాలభారతి:** మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రాపాక సురేందర్ కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు పళ్ళ సుందర్ రాంరెడ్డి అండగా నిలిచారు. సురేందర్ కుమార్తె శ్రీనిక రెండు కిడ్నీలు దెబ్బతిని అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సుందర్ రాం రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పదవ తరగతి చదువుతున్న శ్రీనికకు ఆరు నెలల పాటు వారానికి రెండుసార్లు డయాలసిస్ చేయించాల్సి ఉందని తండ్రి సురేందర్ వివరించారు. దీంతో స్పందించిన అన్న సుందర్ రాంరెడ్డి తక్షణసాయంగా రూ" 20,000 వేల ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా ఆరు నెలల పాటు వారానికి సుమారు రూ" 12 వేల చొప్పున అయ్యే డయాలసిస్ ఖర్చులను భరిస్తానని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కత్తుల సోమిరెడ్డి, మేకపోతుల నరసింహ, ఎల్లప్ప, గడ్డం రాజు, నవీన్ నాయక్, జోగు సోమరాజు, రాపాక రోషాలు, అన్నారపు యాదగిరి, దాసగాని బిక్షపతి, రాపాక యాదగిరి, మేకపోతుల సోమరాజు, మేడ స్వామి, మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతానికి మరో ముందడుగు!

- లక్ష్మీపురంలో వెన్నెల జ్యోతి మహిళా సంఘంభవనం
- ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు






**బూర్గంపాడు / విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడుమండలం, లక్ష్మీపురం గ్రామంలో వెన్నెల జ్యోతి గ్రామ మహిళా సంఘం నూతన భవనాన్ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల సహకారంతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జమలారెడ్డి, తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్, పలువురు ప్రభుత్వ అధికారులు, భారీ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. మహిళా సంఘం భవనం ప్రారంభంతో గ్రామ మహిళలకు సంఘ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు మరింత సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ భవన అంచనా నిర్మాణ విలువ 10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ భవనం మూడోది కావడం విశేషం. మహిళలకు అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటారని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. అనంతరం సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామపంచాయతీని ఎమ్మెల్యే సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో ముందంజలో ఉండే గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

# పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

- అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి
- బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి



**విశాల భారతి, షాద్‌నగర్:** రానున్న మహబూబ్‌నగర్-హైదరాబాద్-రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లేడు చౌదరిగూడ మండల బీఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలుపునకు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా మండల నాయకులు కాసులాబాద్ గ్రామంలో పర్యటించి స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన యువతతో పాటు ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగులు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తూ ఇతరులకు కూడా సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాబు రావు, సీనియర్ నాయకుడు రమేష్ నాయక్, చింతకుంట తండా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాన్య నాయక్, కాసులాబాద్ గ్రామ అధ్యక్షుడు ఇజుమల నర్సింలు, నాయకులు ధీమా నరేష్, రేద్య నాయక్, కవిందర్, రాజు, కుమార్, చెన్నయ్య, శ్రీశైలం, మల్లేష్, గుర్రంపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# బీ జి రాంజీ పథకం ద్వారా పని కల్పించడమే లక్ష్యం

- సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



మునగాల : విశాలభారతి :మండల పరిధిలోని నరసింహపురం గ్రామపంచాయతీలో. వి బీ జి రామ్ జి పథకంలో భాగంగా. గ్రామంలో ఫారం ఫాండ్. ( నీటికుంట ) కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రస్తుతం దేశవ్యాప్తంగా. ఎలినీనో ప్రభావం వల్ల సరైన వర్షపాతం నమోదు గాక. రైతులు. పంటలు వేయకపోవడంతో గ్రామాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు పని కల్పించాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. వి బి జి రాంజీ పథకం ద్వారా పనిలేని నిరుపేద కుటుంబాలకు ఉపాధి కల్పించాలని. 375 రకాల పనులను ప్రవేశపెట్టిందని. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత. ప్రతి పొలానికి పంట కుంట ప్రతి ఊరికి ఊట కుంట నిర్మించుకోవాలని. తద్వారా. ప్రజలకు ఉపాధి కల్పించాలని. ప్రవేశపెట్టిన ఈ పథకంలో. ప్రతి ఒక్కరు. ముందుకు రావాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో గ్రామానికి చెందిన దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులు తన వ్యవసాయ భూమిలో నీటి కుంట ను నిర్మించుకోవడానికి ముందుకు రావడంతో అట్టి పనులను ప్రారంభించడం జరిగిందని ఇదేవిధంగా ప్రతి ఒక్క. భూమి ఉన్న రైతు ఇదేవిధంగా ముందుకు వచ్చి. నీటిని ఈ విధంగా. ఒడిసిపట్టే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని.. అదేవిధంగా ప్రతి నిరుపేద కుటుంబానికి పని కల్పించాలని. తద్వారా భూగర్భ జలాలు పెంపొందించుకోవాలని. భవిష్యత్తులో గ్రామంలో ఎలాంటి నీటి సమస్యలు లేకుండా తమ వంతుగా ప్రతి ఒక్కరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో. వీ బీ జి రాంజీ. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య. మరియు రైతు శ్రీ ముడుంబై శేషాచార్యులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# కలెక్టర్ పేరిట ఫేక్ ఐడీ.. సృష్టించిన వారిపై కేసు

- వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్ లో నకిలీ ప్రొఫైల్స్.. సైబర్ క్రైమ్ కింద కేసు నమోదు
- దేవునిపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేసిన కలెక్టరేట్ ఏఓ




**విశాల భారతి;** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేరిట నకిలీ సోషల్ మీడియా ఐడీలు సృష్టించి వైరల్ చేస్తున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై సైబర్ నేరం కింద కేసు నమోదు చేసినట్లు దేవునిపల్లి ఎస్ఐ బాల్ రెడ్డి తెలిపారు.

**ఫిర్యాదు వివరాలు:**

జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి (ఏఓ) అహ్మద్ హుస్సేన్ ఆదివారం దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ పేరు, ఫోటో ఉపయోగించి గుర్తుతెలియని వ్యక్తులు వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్ లలో ఫేక్ ఐడీలు క్రియేట్ చేసి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫేక్ ఐడీల ద్వారా ప్రజలను మోసగించే అవకాశం ఉందని, కలెక్టర్ కార్యాలయ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**కేసు నమోదు - దర్యాప్తు:**

ఫిర్యాదు ఆధారంగా దేవునిపల్లి పోలీసులు సైబర్ క్రైమ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నకిలీ ఐడీలను సృష్టించిన వారి ఐపీ అడ్రస్ లు, ఫోన్ నంబర్ల ఆధారంగా గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

**పోలీసుల హెచ్చరిక:**

ప్రజలు ఇలాంటి ఫేక్ ఐడీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కలెక్టర్ పేరిట వచ్చే ఏ విధమైన మెసేజ్ లు, డబ్బు డిమాండ్ లను నమ్మవద్దని పోలీసులు సూచించారు. అనుమానాస్పద ఐడీలు కనిపిస్తే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఓటు నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి




- కాస ర్ల కోటేశ్వరావు

**మునగాల, విశాల భారతి :** త్వరలో జరగబోయే నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టాబద్రుల (యం ఎల్ సి) ఎన్నికల సందర్భంగా, కోదాడ పట్టణంలోని శ్రీ సాయి వికాస్ డిగ్రీ, తేజ ఫార్మసీ లలో 2023 వరకు, డిగ్రీ మరియు డిగ్రీకి సమానమైన ఇతర కోర్సుల్లో ఉత్తీర్ణులై, ఎమ్మెల్సీ ఓటు నమోదుకు అర్హత సాధించిన కళాశాల పూర్వ విద్యార్థుల సౌకర్యార్థం, కళాశాల ప్రాంగణంలోఏర్పాటుచేసిన ఓటు నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు, ఎమ్మెస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఓటునమోదు పై ఎమ్మెస్ కళాశాలల చైర్మన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక కరపత్రాన్ని, సోమవారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వారు కళాశాల సీఈఓ ఎస్ఎస్ రావు, మండల కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీ పాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావ్,మునగాల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ విద్యా సంస్థలు చైర్మన్ పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు అర్హత సాధించిన తమ కళాశాల పూర్వ విద్యార్థులు కళాశాలలోని ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాల్లో సంప్రదించి, తమ ధ్రువపత్రాలను అందజేసి ఓటు హక్కు పొందే అవకాశం ఉన్నదని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఓటు అర్హత ఉన్న ప్రతి పట్టబద్రుడు తమ కళాశాల ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రంలో తమ వివరాలను అందించి ఓటు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని విద్యావంతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యం

- పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- డోర్నకల్‌లో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం
- కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపు



**డోర్నకల్ విశాల భారతి:** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు.డోర్నకల్ పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద నిర్వహించిన పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని ఓటు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చొరవ చూపాలని సూచించారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి పట్టభద్రుల మద్దతు కూడగట్టాలని, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఆయన విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో డోర్నకల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

▶ **జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం;** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, పశువుల సంరక్షణ, వైద్య శిబిరాల నిర్వహణ, వ్యవసాయ ప్రణాళిక, విద్యుత్ సరఫరా అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా తాగునీటి సమస్యలను గుర్తించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పశువులకు తాగునీరు అందుబాటులో ఉంచడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రానున్న రబీ సీజన్‌లో వేరుశెనగ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కరపత్రాలు, పోస్టర్లు, ఆడియో, వీడియో మాధ్యమాల ద్వారా వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులకు సూచనలు అందించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా, ఓవర్‌లోడ్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 39, ఇతర శాఖలకు సంబంధించి 37, మొత్తం 76 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి, చంద్ర రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలపై పోలీసుల ఉక్కుపాదం

▶ **168 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం.. ఇద్దరు నిందితుల అరెస్ట్**





**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై నిఘా పెంచిన పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. రాజు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సీహెచ్. రాజు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 25, 2026 రాత్రి ఫిలింసిటీ ఎదురుగా ఉన్న బాలాజీ డాబా సమీపంలో, ఎన్‌హెచ్ 65 రహదారిపై గంజాయితో అనుమానాస్పదంగా తిరుగుతున్న మణికంఠ, ప్రతాప్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద తనిఖీలు నిర్వహించగా 168 గ్రాముల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు లభించాయి. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి, తదుపరి చర్యల్లో భాగంగా రిమాండ్‌కు తరలించారు.

**గంజాయి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి**

యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కావద్దని, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# హయత్‌నగర్‌లో శ్రీ సృష్టి ఐ కేర్ ప్రారంభం

▶ **ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందుబాటులోకి రావాలి.. మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**




**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. హయత్‌నగర్‌లోని బొమ్మలగుడి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సృష్టి ఐ కేర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళ్లెం నవజీవన్ రెడ్డి ఐ కేర్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన శ్రీ సృష్టి ఐ కేర్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. వైద్య రంగంలో ప్రజలకు అందుబాటులో ఉండే సేవలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ అన్నా మిత్ర బృందం సభ్యులు పాండల శ్రీధర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రోడ్లు, వరద నీటి కాలువ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి

▶ **అధికారులతో కలిసి పనుల లెవెల్స్ పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హైకోర్టు కాలనీ డివిజన్ పరిధిలో ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడంతో పాటు వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారు. ఆటో సాయినగర్ నుంచి ద్వారకామై నగర్ మీదుగా హైకోర్టు కాలనీ వరకు చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు, వరద నీటి కాలువ నిర్మాణానికి సంబంధించి సంబంధిత అధికారులతో కలిసి ఆయన లెవెల్‌స్‌ను పరిశీలించారు. ద్వారకామై నగర్ ప్రధాన రహదారిపై సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు 600 ఎంఎం డయా పైప్‌లైన్‌తో చేపట్టనున్న వరద నీటి కాలువ పనులను పరిశీలించి అధికారులతో చర్చించారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా, కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను సమన్వయంతో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ దామోదర్, ఏఈ విఘ్నేశ్వరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున నగర్‌లో ఇంటింటికీ వెళ్లి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు

▶ **అర్హులైన పట్టభద్రులు ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలి : బీజేపీ నాయకుల విజ్ఞప్తి**



**విశాల భారతి, ఎల్ బి నగర్:** మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మల్లికార్జున నగర్‌లో బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. నవంబర్ 2023 నాటికి లేదా అంతకుముందే డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందస్తుగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవడం ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరామల్‌గూడ డివిజన్ (హస్తినాపురం) బీజేపీ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు బొగ్గుల మాధవరెడ్డి, జనరల్ సెక్రటరీ గౌని వెంకటేష్ గౌడ్, మహిళా మోర్చా నాయకురాలు విజయశ్రీ చౌదరి, రాజవర్ధన్ రెడ్డి, కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి, యువ మోర్చా నాయకులు శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి

▶ **యూనివర్సిటీ ఉంది చదువులకా లేక సినిమా ఈవెంట్లకా**

▶ **సినిమా ప్రమోషన్ల కోసం విద్యార్థుల చదువులకు ఆటంకాలా?**

▶ **ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు పుట్ట లక్ష్మణ్**



**మేడిపల్లి విశాల భారతి ;** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో ఉన్న మల్లారెడ్డి యూనివర్సిటీ,మల్లారెడ్డి విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థుల చదువులతో ఆటలాడుతూ.. ఇటీవల యూనివర్సిటీలో విద్యార్థులకు చదువులకంటే ఎక్కువ సినిమా ఈవెంట్లను అర్ధరాత్రి వరకు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూ.. చదువులో రాణించాలని చెప్పకుండా సినిమాలు చూడాలని విద్యార్థులకు కళాశాలకు సెలవు ఇవ్వడం అంటే దేనికి సంకేతం ఇస్తున్నారో తెలియజేయాలి. విద్యార్థుల తల్లితండ్రులు ఫీజులు కట్టేది సినిమా ఈవెంట్లలో పాల్గొనడానికా లేక సినిమాలు చూడటానికా అనే విషయం ఉన్నత విద్యాశాఖ , యూజీసీ అధికారులు చెప్పాలని ,మల్లారెడ్డి యూనివర్సిటీ లో అక్టోబర్ 23 న జరిగిన "ఆదర్శ కుటుంబం" ట్రైలర్ లాంచ్ లో సినిమా అక్టోబర్ 30న విడుదల సందర్భంగా విద్యార్థులందరూ సినిమా వీక్షించాలని కోరుతూ యూనివర్సిటీ యాజమాన్యం వారు యూనివర్సిటీకి సెలవు ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ,మల్లారెడ్డి యూనివర్సిటీలో విద్యాప్రమాణాలు మెరుగు పరచడం కంటే సినిమా ప్రమోషన్ల కోసం విద్యార్థులను సినిమా ఈవెంట్లకు బలిపెడుతున్నారని, మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యాసంస్థ కాకుండా సినిమా ఈవెంట్ల హబ్ గా మార్చారని వెంటనే విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మల్లారెడ్డి యూనివర్సిటీ లో జరుగుతున్న సినిమా ఈవెంట్ల పై సినిమా చూడాలని ఇస్తున్న సెలవులపై స్పందించాలని మల్లారెడ్డి యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని,తరచుగా సినిమా ఈవెంట్లూ నిర్వహిస్తూ విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలిగిస్తున్న మల్లారెడ్డి విద్యాసంస్థలపై ఉన్నత విద్యాశాఖ, యూజీసీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ,పుట్ట లక్ష్మణ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# బుద్వేల్‌లో రూ.1.05 కోట్లతో నూతన సీసీ రోడ్ల నిర్మాణం

▶ **శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, విశాల భారతి :** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బుద్వేల్ న్యూగ్రీన్‌సిటీ కాలనీలో రూ.1.05 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. రాజేంద్రనగర్ డివిజన్, సర్కిల్ 11 పరిధిలోని న్యూగ్రీన్‌సిటీ కాలనీలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను చేపట్టనున్నారు. కాలనీలోని సీతారామ్ నిలయం సమీపంలో రూ.30 లక్షల వ్యయంతో, అలాగే బొంద్రాయి కూడలి వరకు రూ.75 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. మొత్తం రూ.1.05 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు పూర్తి చేయనున్నారు. నూతన రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగి, రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యక్తులను చంపొచ్చు.. వారి ఆశయాలను చంపలేరు : సీపీఎం

▶ **కామ్రేడ్లు పాషా, నరహరిల 37వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**




**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** వ్యక్తులను భౌతికంగా చంపగలరేమో కానీ, వారు నమ్మిన ఆశయాలను, ప్రజా ఉద్యమాల స్ఫూర్తిని ఎవరూ చంపలేరని సీపీఎం నాయకులు గుండె శివకుమార్ అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామంలో కామ్రేడ్లు పాషా, నరహరిల 37వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండె శివకుమార్ మాట్లాడుతూ.. భూమి పంపిణీ చేయాలని, కూలి రేట్లు పెంచాలని పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన కామ్రేడ్లు పాషా, నరహరిలను కొందరు భూస్వాములు, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తులు అత్యంత కిరాతకంగా హత్య చేశారని ఆరోపించారు. పాషాను హత్య చేస్తే ప్రశ్నించే గొంతుకలు మూగబోతాయని వారు భావించి ఉండవచ్చని, కానీ ఆయన అందించిన పోరాట స్ఫూర్తిని, ఆదర్శాలను, ఆశయాలను ఎవరూ అంతం చేయలేరని పేర్కొన్నారు. భౌతికంగా అమరులైనప్పటికీ పాషా, నరహరిలు నేటికీ ప్రజల గుండెల్లో జీవించే ఉన్నారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం భవిష్యత్తులోనూ ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పేదలు, కార్మికులు, కూలీల హక్కుల సాధన కోసం వారు చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వర్కల బాలరాజు గౌడ్, ముత్యాలు, జంగయ్య, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొని కామ్రేడ్లు పాషా, నరహరిలకు నివాళులర్పించారు.

# కుంట్లూరులో ముత్తూట్ ఫైనాన్స్ నూతన కార్యాలయం ప్రారంభం

▶ **ముఖ్య అతిథులుగా రీజినల్ మేనేజర్ చంద్ర గుప్తా, మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** నాగోల్ సర్కిల్ 11లోని కుంట్లూర్ డివిజన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముత్తూట్ ఫైనాన్స్ రీజినల్ మేనేజర్ చంద్ర గుప్తా, జీఎస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన కార్యాలయాన్ని ప్రారంభించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఆర్థిక సేవల రంగంలో పారదర్శకత, బాధ్యతాయుతమైన సేవలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నూతన కార్యాలయం ద్వారా కుంట్లూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. రీజినల్ మేనేజర్ చంద్ర గుప్తా మాట్లాడుతూ.. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మెరుగైన ఆర్థిక సేవలు అందించడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. వినియోగదారుల విశ్వాసానికి ప్రాధాన్యతనిస్తూ, పారదర్శకంగా సేవలు అందించేందుకు సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు. కుంట్లూర్ ప్రాంత ప్రజలకు తమ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ బ్రాంచ్ మేనేజర్ బి. మధు, బ్రాంచ్ మేనేజర్ పి. వరప్రసాద్, అడ్మిన్ మేనేజర్ నరేష్, మార్కెటింగ్ మేనేజర్ శివకుమార్‌తో పాటు బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు పండుగ, సాధారణ సెలవులు అమలు చేయాలి

▶ **శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి: వనంపల్లి జైపాల్ రెడ్డి**





**రాజేంద్రనగర్, విశాల భారతి :** మున్సిపల్ కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, అధికారులు గతంలో ఇచ్చిన హామీ మేరకు సాధారణ, జాతీయ పండుగ సెలవులను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టి. ఆనంద్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ జోన్ కార్యాలయం ఎదుట సోమవారం మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్మికుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్మికులను శాశ్వతం చేసే వరకు పారిశుద్ధ్యం, కీటక నియంత్రణ, గృహ నిర్వహణ, ఇంజినీరింగ్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న వారిని నాలుగు నైపుణ్య కేటగిరీలుగా గుర్తించి తగిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి, కార్మికుల వేతనాల చెల్లింపు కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్‌స్కిల్డ్ కార్మికులకు నెలకు రూ.26 వేలు, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.30 వేలు, స్కిల్డ్ కార్మికులకు రూ.36 వేలు, హైస్కిల్డ్ కార్మికులకు రూ.42 వేల వేతనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాపాడటంతో పాటు వారి కుటుంబాల భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

**సెలవుల ఉత్తర్వులు అమలు చేయాలి**

మున్సిపల్ కార్మికులకు ఎనిమిది పండుగ సెలవులు, 15 సాధారణ సెలవులు అమలు చేయాలని కోరారు. ఈ మేరకు ప్రత్యేక కమిషనర్ గతంలో సర్క్యులర్ నంబర్ 1906/ ఎల్ డబ్ల్యూఎస్ /B1/జీహెచ్ఎంసి /2026216 ద్వారా 2026 జూన్ 19న ఆదేశాలు జారీ చేసినప్పటికీ, జోనల్ స్థాయిలో వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి జాతీయ పండుగలు, సాధారణ సెలవులను కార్మికులకు వర్తింపజేయాలని కోరారు.

**మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలి**

విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.కోటి బీమా సౌకర్యం కల్పించాలని, అనారోగ్యంతో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.30 వేలు అందించాలని, 60 ఏళ్ల వయోపరిమితి పూర్తిచేసుకుని పదవీ విరమణ చేసే కార్మికులకు రూ.10 లక్షల పదవీ విరమణ ప్రయోజనం కల్పించాలని కోరారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో బస్తీలు, నివాస ప్రాంతాలు విస్తరిస్తున్నందున పారిశుద్ధ్య నిర్వహణకు అనుగుణంగా కొత్తగా కార్మికులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. జోనల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జూనియర్ అసిస్టెంట్‌కు అందజేశారు. ఈ ధర్నాలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. మద్దిలేటి, మండల అధ్యక్షుడు ఏ. రాజు, కార్యదర్శి సాయిలు, పెంటయ్య, విజయ్ కుమార్, శ్రీను, నరసింహ, కృష్ణ, శంకరయ్య, రాములమ్మ, సబిత, పద్మ, శకుంతల, సరోజ, అండాలు, రమతో పాటు పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపట్టాలి

▶ **హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డికి వినతిపత్రం**



**రాజేంద్రనగర్, విశాలభారతి :** షేక్‌పేట్ నాలా, సీబీఐటీ కారిడార్, మణికొండ పైప్‌లైన్ రోడ్డు విస్తరణ పనుల్లో అభివృద్ధికి ఆటంకం కలగకుండా, ప్రజల సమస్యలను ఆచరణాత్మకంగా పరిష్కరించాలని భారత రాష్ట్ర సమితి నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ప్రాజెక్టులను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మార్చి 2026లో షేక్‌పేట్ నాలా, సీబీఐటీ కారిడార్, మణికొండ పైప్‌లైన్ రోడ్డు విస్తరణ ప్రాజెక్టులకు కాంట్రాక్టులు కేటాయించినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు, పర్యావరణ పరిరక్షణపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద ఇప్పటికే ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉందని, పరిసర ప్రాంతాల్లోని ఎత్తైన భవనాల్లోకి భవిష్యత్తులో సుమారు రెండు లక్షల మంది అదనంగా నివసించేందుకు వచ్చే అవకాశంతో రహదారులపై వాహనాల రద్దీ మరింత పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. అదేవిధంగా ముప్కిన్ చెరువు పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు పరిధిలో చట్టబద్ధమైన బఫర్ జోన్‌కు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని, అభివృద్ధి పనుల కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి**

మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఫ్లైఓవర్ లేదా గ్రేడ్ సెపరేటర్ నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని నాయకులు కోరారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఫ్రీ లెఫ్ట్ టర్న్‌లు, సరైన యూ టర్న్‌ల సమన్వయం, ఆధునిక ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ అనుసంధాన రహదారుల నిర్మాణంపై కూడా అధ్యయనం చేయాలని విజ్ఞప్తి చేశారు. ముప్కిన్ చెరువు పరిరక్షణలో భాగంగా శాస్త్రీయ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, మురుగునీరు చెరువులోకి చేరకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టే సమయంలో స్థానిక ప్రజల నివాసాలు, రాకపోకలు, పర్యావరణ అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

**ఫొటోలకే పరిమితం కాకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

మీడియాలో వస్తున్న కథనాల నేపథ్యంలో స్థానిక రాజకీయ నాయకులు, నివాసితులు ప్రజా సమస్యలపై సంబంధిత ప్రజాప్రతినిధులను కలవడం మాత్రమే కాకుండా, వాటికి పరిష్కారాలు సాధించే దిశగా కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజాసేవ అనేది సమావేశాలు, ఫొటోలకే పరిమితం కాకూడదని, సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అమలు సంస్థ ఇప్పటికే భూసేకరణతో పాటు ఇతర ప్రక్రియలను కొనసాగిస్తున్న నేపథ్యంలో, ప్రాజెక్టు వివరాలను సమగ్రంగా పరిశీలించి, సాధ్యమైన పరిష్కారాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ముఖ్యమని పేర్కొన్నారు. సమస్యలను అనవసరంగా జటిలం చేయడం వల్ల పనుల్లో జాప్యం జరగడంతో పాటు ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని తెలిపారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతూనే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా, చెరువులు మరియు పర్యావరణం పరిరక్షించబడేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.



## ఆ ఆలస్యం నాకిష్టంలేదు

ఆ ఆలస్యం నాకిష్టంలేదు
చేసే పనిగంటల విషయంలో ఎంత కచ్చితంగా ఉంటారో.. చేసే పని విషయంలో అంత నిబద్ధతగా, బాధ్యతగా ఉంటారు బాలీవుడ్ అగ్ర నటి దీపికా పదుకోన్. పని గంటల విషయంలో ఆమె వివాదంలో చిక్కుకున్నప్పటికీ.. పని విషయంలో మాత్రం ఏనాడూ ఆమె విమర్శల పాలవ్వలేదు. షూటింగులకు లేట్‌గా వచ్చిన దాఖలాలు కూడా లేవు. అట్లీ, అల్లు అర్జున్‌ల 'రాకా' చిత్రంలోని తన భాగాన్ని పూర్తి చేసిన తర్వాతే ప్రసూతి విరామాన్ని తీసుకున్నారు దీపిక.గత నెల 19న ఆమె ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో తిరిగి షూటింగుల్లో పాల్గొనేందుకు ఏ నటి అయినా ఓ ఆరు నెలలు విరామం తీసుకుంటుంది. కానీ దీపిక.. బిడ్డకు జన్మనిచ్చిన కేవలం 37 రోజుల్లోనే తిరిగి షూటింగ్‌లో పాల్గొంటున్నారు. సోమవారం(నేడు) నుంచే ఆమె షారుక్‌ఖాన్ 'కింగ్' సెట్స్‌లో ఎంట్రీ ఇవ్వనున్నారు. షారుక్, దీపికాలపై దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ఓ పాటను చిత్రీకరించనున్నారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ 'మళ్లీ పనిలో బిజీ కావడం ఆనందంగా ఉంది.

'అప్పుడే షూటింగా?'అంటూ చాలామంది ప్రశ్నిస్తున్నారు. వారికి నేనిచ్చే సింపుల్ సమాధానం ఒక్కటే.. 'తప్పదు'. ఎందుకంటే.. డిసెంబర్ 24న 'కింగ్'ని విడుదల చేయనున్నట్టు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. నా వల్ల వారి సినిమా లేట్ కావడం నాకిష్టం లేదు' అంటూ చెప్పుకొచ్చారు దీపిక పదుకోన్. వృత్తి పట్ల ఆమెకున్న నిబద్ధతకు ఇదే నిదర్శనం అంటూ పలువురు అభినందనలు అందిస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.